# నూత్న జీవితము

శ్రీ కర్రా సంజీవరావు

అతడొక ముష్టిబాలుడు. చిరిగిన గుడ్డలు, నూనెలేక ఎరిగిపోయిన జుట్టు, సంరక్షణలేక శుష్కించిన అతని శరీరంలో కొంత సౌందర్యం దాగివున్నట్లు కనిపించేది. అమాయికత్వాన్ని రూపించే ఆకళ్లలో కొంత ఆకర్షన శక్తిలేకపోలేదు. అతని లేత పెదవులమీద చిరునవ్వులాగే అతనును నాట్యంచేస్తూ, పాడుకుంటూ పోతున్నాడు. అదొక పెద్దషాపు. దానిముందొక కారాగింది. దానిలోనుంచి ఒక పెద్దమనిషి ఫుల్‌సూటులో దిగి, ప్రక్క షాపులో ప్రవేశించాడు. ముష్టివాడు కారు దగ్గర నిలుచుని పాడుతున్నాడు. ఆసుందర విగ్రహమును చూచి నిర్ఘాంతపోయాడు. ఆమె సౌందర్యం, ప్రతి అవయవంలోకూడా ఉట్టిపడుతోంది. ఆమెను చూడగానే, అతనిలో ఒక క్రొత్త ఆశ వెలిసింది. కారణం? అతని పాట వినగానే పొమ్మనలేదు. ఆ చదువుతున్న పేపరు విసరివైచి అతనివైపు జాలిగా చూసిందామె. ఆ బాలుడు తన కుక్కనాడిస్తూ మధురంగాపాడేడు. ఎంత చక్కగా పాడేడు. ఆ సున్నితమైన పాటలో ఎంత అర్థముంది. జీవితంలోనున్న కష్టాలన్నీ మరిపింపచేస్తుందా పాట. ఆపాట వింటూ, కాస్సేపు ప్రపంచమంతా మరిచిపోయింది. ఎందుకంత ఆనందము కల్గింది, ఆమెకు? ఆ బాలుని అందం కూచా లేక అతని పాట వినా?

“మళ్ళీ పాడవూ” అంది.

“ఒక్కకాని యియ్యవమ్మా” దీనంగా అడిగాడు. ఆతురతతో, పర్సులోనుండి ఒక రూపాయి నోటు యిచ్చింది. అతడు తన జీవితంలో ఎన్నడూ రూపాయినోటు చూడలేదు. అదిచూచి నిర్ఘాంతపడిపోయాడు.

“అలా నివ్వెరపోతావేం” అంది నవ్వుతూ.

“నాకొద్దు, కాని కావాలి” అంటూ రూపాయి నోటు ఆమెకు అందించాడు.

ఆకుర్రాడి అమాయికత్వం చూచి, నవ్వుకొని, “అయితే యిదిగో” అంటూ ఒకఅణా చేతిలోపెట్టింది. బాలుని ముఖం వికసించింది. సంతోషంగా పరిగెత్తాడు, గెంతుకుంటూ. ఆమె మరల పిలిచింది.

“నీ పేరు”

“వెంకడు”

“నీ తండ్రి...”

“లేడు”

తల్లి”

“లేదు”

“అయితే ఎవరిదగ్గర నివాసం”

“ఎవరిదగ్గర లేదు”

“రేపు మాయింటికి రా”

“వస్తా”

“తప్పకుండా”

“ఆ”

“ఏమ్, ఇలారా. ఎక్కడికి అంత తొందర”

“బజారికి”

“మాయిల్లు తెలుసా”

“తెలీదు”

షడాలున వెనకనుండి సత్యవతి తండ్రి, షాపు సామాన్లు కారులో పెట్టించాడు. భిక్షుకుణ్ని చూసి అసహ్యించుకొంటూ “Get out Rascal” అన్నాడు కఠినంగా. ఆమె ఆ అమాయకునివైపు జాలిగా చూసింది. కారు స్టార్టు అయింది దూరంలో వెంకడు అదృశ్యమైపోయాడు.

♦ ♦ ♦

ఆనాడు ఆమెలో ఒక విపరీతమైన మార్పు కలిగింది. ఆమె మనస్సు ఎందుచేతో ఒకవిధమైన ఆవేదన పొందుతోంది. ఆ బాలుని అమాయిక స్వరూపం ఆమె తన హృదయంలో చిత్రించుకుంది ఆస్వరూపం, ఇంకా తన కళ్లకు కన్పిస్తుంది. అమధురమైన పాట యింకా

విన్పిస్తుంది. అతని మాద అలాంటి ప్రేమ కలగడానికి కారణ మేమైయుంటుంది? ఆమె యెంతమంది ముష్టి వాళ్ళని చూడలేదు; కాని—ఈతని ముదు ముఖంలో ఉండే ప్రత్యేకత ఏమిట్లో అతని రాకకోసం ఆతృతగా కనిపెడతోంది. వెంకడులాంటి ముష్టివారు ఎంతో మందిలేరు? అయితే వెంకడిలో తదితర ముష్టివాళ్లలో లోని ఒక విచిత్ర స్వభావం ఉందా? ఉంది. అదే ఆమె మనస్సుని కలత పెడుతోంది.

♦ ♦ ♦

అది వేసవికాలం. మండుటెండలో మాగిపోతూ, ఒక చెట్టు మొదలున చతికలబడ్డాడు వెంకడు. అప్పటికి రెండు రోజులనుంచి తిండిలేదు. ఒక్కకాని దొరకటం బహాకష్టంగావుంది. వెంకడు ఒక చిన్న రొట్టెముక్క తీసి, దాని విరిచి, సగం, తనకుక్కకు మిగతా తాను సేవించాడు. దీనత్వం అతని ముఖమును ఆవరించింది. జ్వరం, తీవ్రంగావుంది, ఆకలికి మల మల మాడిపోతూ, బలహీనంగా లేచి, యింకో చెట్టును సమీపించాడు, అలా ఒక దివ్యభవనందాకా నడిచాడు, అక్కడ ఏదేన దొరుకుతుందని ఆశతో. ప్రక్కలు బ్రద్దలవు పోతున్నాయి. ప్రపంచకమంతో పచ్చగా కన్పించింది, ఆ బాలుని ఒక గేటుకీపరు అడ్డేశాడు, "బాబూ, మూడు రోజులునుండి తిండిలేదు. రెండు అన్నంమెతుకులు పడయ్యేండి బాబూ" అంటూ ఆశతో దీనంగా అడిగాడు, "పోరా పో, యిప్పుడు నీకేం దొరుకుతుంది." అంటూ గెంటేశాడు. రాయి వంటి తన హృదయం కరుగలేదు. వెంకడి ఆశ నిరాశ కాలేదు. లోపలికిపో ప్రయత్నించాడు. గేటు కీపరు నిర్దయగా కొట్టిన దెబ్బకు, పడిపోయాడు. భవనంలో ఉన్న సత్యవతి ఈదృశ్యం చూసింది. ఆమె హృదయం కరిగిపోయింది. ఆబాలుని గుండెమీద చెయిపెట్టి,చల్లని నీళ్ళు తన ముఖంమీద చల్లి, తన చీర కొంగుతో ముఖం తుడుస్తూ లోనికి తీసుకొచ్చింది. ఆమె ప్రవర్తన చూసి తల్లిదండ్రులు నివ్వెర పోయారు. తల్లి విపరీతంగా నటించింది. ఆమెలో దాగిఉన్న మాతృత్వం అంభా పొంగి ప్రవహించింది. ఆమెకు అకస్మాత్తుగా కలిగిన ప్రేమ ఒక్క అనుమానానికే కారణమైంది. ఆమె ఆబాలుని చేతిమీదనున్న కాని అంత మచ్చ చూసింది. ఆమె అనుమానం బలపడింది. ఆబాలుని మీదపడి "సూర్యం ...సూర్యం...అబ్బా" అని గట్టిగా తనగుండెల కద్దుకుంటూ ఏడ్చింది పోయిన సూర్యం ఆమెకళ్ల బడ్డాడు. మాతృహృదయం పొంగిపోయింది చిన్ననాటే, మృతుడైనాడనుకొని నటువంటి సూర్యం తిరిగి తన తల్లియింటు చేరుకొన్నాడు, సత్యవతి మురిసిపోయింది తండ్రిమోనంగా నిల్చున్నాడు.

వెంకడు కళ్లు తెరిచి "అమ్మా, ఒక్కకాని యివ్వవూ" అన్నాడు.

ఆనాడు వాళ్ళ జీవితంలో ఒక నూతన ఘట్టం.

ఆనాటినుంచి వాళ్లది నూత్న జీవితం.


## ఉచిత కానుక పొందుడు!

### అపూర్వ అవకాశం

పారిస్ బంగారం (రిజిస్టర్డ్) కొనండి. శాస్త్రీయంగా అసలు బంగారంగావుంటుంది. ఔన్సు ($2\frac{1}{2}$ తులాలు) 1 కి రూ 6, 2 ఔన్సులు 10 రూపాయలు ఒక పౌను (16 ఔన్సులు) 72 రూపాయలు చొప్పున అమ్మబడును. ఆభరణాలుకు, గడియారపు కేసస్‌కు, పెన్ నిబ్సుకు వగైరా వాటికి బంగారంతో కలిపిగాని ప్రత్యేకంగాను చేయించుకోవచ్చును.

తృప్తికరంగా లేకపోతే డబ్బు వాపసు చేయబడును. ఇప్పుడే ఒకఔన్సు లేక రెండు ఔన్సులు పారిస్ గోల్డుకు ముందుగా పెద్ద ఆర్డరు యిచ్చేముందు యివ్వండి మీకే తెలుస్తుంది.

తక్షణమే ఆర్డరుయిచ్చి వుచిత కానుక పొందండి. ఇంగ్లీషులో కాని ఫ్రెంచిలో కాని వ్రాయండి.

స్థానిక ఏజంట్లు కావాలి.

*Sole-Distributors :*

HOUSE OF COMMERCE,

**4/11, Shilloing Road, GAUHATI.**